మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
బుధవారం | 1 | మార్చి | 2023 | పేజీలు : 7

## గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్-2023లో దేశంలోనే రాజన్న సిరిసిల్ల నెంబర్ వన్

ట్విట్టర్ వేదికగా జిల్లా కలెక్టర్‌కు కెటిఆర్ అభినందన




7 లో

## అనవసర ఖర్చులు తగ్గించుకోవాలి

## మున్సిపల్ ఆదాయం పెంచుకోవాలి

**పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ**




పెద్దపల్లి, ఫిబ్రవరి 28(మనం ప్రతినిధి): అనవసర ఖర్చులు తగ్గించుకొని, మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకొని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మున్సిపల్ పాలకమండలి, సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 2023-24ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్బంగా 2023-24 అంచనా బడ్జెట్ మొత్తం రూ.2925.72 లక్షలతో సమావేశం ప్రవేశపెట్టగా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఆదాయ వనరులపై కౌన్సిల్ సమావేశంలో చర్చ జరిగి ఆదాయాన్ని పెంచుకునేం దుకు దృష్టి సారించినప్పుడే తమ వార్డులతో పాటు పట్టణ అభివృద్ధి మరింత ఎక్కువగా జరిగేందుకు దోహదపడుతుందన్నారు. ము న్సిపల్ ఆదాయం పెంచుకున్న సందర్బంలో మనకు కావాల్సిన అభివృద్ధి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవచ్చని, పాలకమండలి సభ్యులు కోరినట్లు పార్క్‌లు, బస్‌డిపో ఏర్పాటుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యం చేస్తూ 100శాతం పన్ను వసూలకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ ప్రాంతం సుందరంగా ప్రజలసౌకర్యార్థం, అభిబుద్ధి చేసుకోవడం జరుగుతుందని, ఇంకను ఆదాయ మార్గాలు పెంచుకున్నప్పుడు పలు రకాల, మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలిపారు. వ్యయాలు తగ్గించుకుంటూ, మిగతా 2లో..

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**ప్రజలతో మంచి సస్సంబంధాలు కలిగివుండాలి**

**ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలి**

**పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ**

2 లో





# కరీంనగర్ అభివృద్ధే ధ్యేయంగా

# అంచనా బడ్జెట్

## మేయర్ సునీల్ రావు

కరీంనగర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)ః గత మూడు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి దృష్ట్యా 2023-24 ఆర్థిక సంవత్సరానికి నగరపాలక సంస్థ అంచనా బడ్జెట్ ను రూపొందించినట్లు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. కలెక్టరెట్ ఆడిటోరియంలో మంగళవారం నగరపాలక సంస్థ బడ్జెట్, సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. నగరపాలక సంస్థ 2023-24 సంవత్సరం అంచనా బడ్జెట్, 2022-23 సవరించిన బడ్జెట్ అంచనాల దృష్ట్యా నగరపాలక సంస్థ చట్టం 2019 సెక్షన్ 107, 108 ప్రకారం కరీంనగర్ నగరపాలక సంస్థ భారీ అంచనా బడ్జెట్ ను రూపొందించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ గ్రాంట్ల రూపంలో వచ్చే ఆదాయం, నగరపాలక సంస్థ సొంత ఆదాయ వనరులు, స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్స్, 15 ఫైనాన్స్ తదితర నిధుల నుండి 621 కోట్ల అంచనాల బడ్జెట్‌ను రూపొందించారు. వివిధ పద్దుల కింద ఆదాయం నుండి పొరుగు సేవల ఉద్యోగులు, పారిశుధ్య నిర్వహణ, రుణ వాయిదాల చెల్లింపులతో పాటు ప్రత్యేక 10శాతం బడ్జెట్ ను హరితహారం గ్రీన్ బడ్జెట్ కు కేటాయించారు. మిగిలిన నగరపాలక సంస్థ నిధుల నుండి 1/3 వంతు నిధులను విలీన గ్రామాల ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాలు, మైనార్టీ ప్రజలు నివసించే ప్రాంతాల మౌలిక వసతుల కల్పనకు కేటాయించారు. అంతే కాకుండా నగరపాలక సంస్థ నిధులను వివిధ డివిజన్ల అభివృద్ధి కేటాయించడం జరిగింది. ప్రభుత్వం జీవో నెం 523 ద్వారా పార్కులు, వైకుంఠ దామాల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, సమీకృత అంగడిలు, విపణిల అభివృద్ధి, వధ శాలల నిర్మాణం, శాస్త్రీయ పద్ధతిలో డంప్ యార్డుల నిర్మాణం, కరెంట్ బిల్లుల చెల్లింపు మొదలగు వాటికి అయ్యే వ్యయాన్ని పట్టణ ప్రగతి గ్రాంట్ నుండి వినియోగించేలా బడ్జెట్ పొందుపరిచారు. నగరపాలక సంస్థ రూపొందిచిన 621 కోట్ల అంచనా బడ్జెట్ ను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్, కమిషనర్ సేవా ఇస్లావత్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ సమక్షంలో పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి చర్చించారు. అనంతరం సాధారణ సర్వ సభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు ఐదు అభివృద్ధి ఎజెండా అంశాలపై ఏక గ్రీవ తీర్మాణం చేసి వివిధ ప్రజా సమస్యలను సభ దృష్టికి తెచ్చి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ సంపూర్ణ సహకారం తో కరీంనగర్ నగరపాలక సంస్థకు 621 కోట్ల అంచనా బడ్జెట్ రూపొందించడం సాధ్యమైందని స్పష్టం చేశారు. నగరం అభివృద్దే ఎజెండాగా నగరపాలక సంస్థ ఇంత పెద్ద బడ్జెట్ అంచనాను రూపొందించి, పాలకవర్గంతో ఆమోదం తెలుపడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాం నుండి వచ్చే వివిధ గ్రాంట్ల నిధులతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించే స్మార్ట్ సిటీ నిధులు, నగరపాలక సంస్థ సొంత ఆధాయ వనరుల నుండి వచ్చే నిధులతో గత 3 సంవత్సరాల నుండి జరుగుతున్న అభివృద్ధి కొనసాగింపుగా ఇంత పెద్ద భారీ అంచనాలతో గొప్ప బడ్జెట్ రూపొందించి ఆమోదం తెలుపడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ బడ్జెట్ సమావేశానికి హాజరై రూపొందించిన బడ్జెట్ పై సంతృప్తిని వ్యక్తం చేసి సలహాలు సూచనలు చేసినట్లు స్పష్టం చేశారు. కలెక్టర్ సలహా సూచన ప్రకారం నగరపాలక సంస్థ ఆధాయ మార్గాలను అన్వేషించుకొని సొంత ఆధాయ వనరులను పెంచుకునే దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. 2014 నుండి 2023 వరకు 4 లక్షల ఉన్న జనాభా ఉన్న నగరానికి దాదాపు అన్ని విభాగాల నుండి 2500 మిగతా 2లో..

## కోరం లేక మున్సిపల్ సమావేశం వాయిదా



కొత్తపల్లి, ఫిబ్రవరి 28 (మనం న్యూస్): మంగళవారం జరగాల్సిన కొత్తపల్లి మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం కోరం లేక వాయిదా పడింది. సమావేశ నిర్వహణకు సరైన సంఖ్యలో సభ్యులు లేక వాయిదా వేసిన సమావేశాన్ని తదుపరి రోజు మార్చి ఒకటవ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ప్రకటించారు. సమావేశానికి సభ్యులందరూ హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కౌన్సిలర్లు వాసాల రమేష్, జేరిపోతుల మొండయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అనవసర ఖర్చులు తగ్గించుకోవాలి

## మున్సిపల్ ఆదాయం పెంచుకోవాలి



మొదటి పేజీ తరువాయి..

ఆదాయాన్ని జాగ్రత్త గా వాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా పాలక మండలి సభ్యులు కృషి చేయాలని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక నిధులు పెంచుకునే విధంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సూచనల మేరకు అనునిత్యం కృషి చేస్తున్నామని, పట్టణ సమగ్రాభివృద్ధికి దోహదపడే విధంగా 2023-24అంచనా బడ్జెట్‌ను మీముందుకు తీసుకొని రావడం జరిగిందని తెలపుతూ, రూపొందించిన బడ్జెట్‌ను ఆమోదించాలని కోరారు. అంతకు ముందు మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ శివప్రసాద్‌లు 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆదాయం, వ్యయములను వివరిస్తూ, బడ్జెట్ 2023-24 అంచనా ఆదాయం 2023ఏప్రిల్ 1 నాటికి 727.50లక్షలు ప్రారంభ నిల్వ, సాధారణ నిధుల అంచనా ఆదాయం 1123.23 ప్లాన్, నాన్ ప్లాన్ గ్రాంట్స్ అంచనా ఆదాయం 1074.99లక్షలు, మొత్తం 2925.72లక్షల ఆదాయం అంచనా వేయగా, 1022.95లక్షలు సాధారణ అంచనా వ్యయంగా, 1074.99లక్షలు ప్లాన్,నాన్ ప్లాన్ గ్రాంట్స్అంచనా వ్యయంగా, మొత్తం2097.94లక్షలు మొత్తం అంచనా వ్యయం, 827.78లక్షలు మిగులుగా అంచనా నమోదు చేసినట్లు తెలిపారు. 2023-24లో మున్సిపల్ సొంత రాబడి క్రింద పన్నుల రూపంలో 410.22లక్షలు, అద్దెలు, ఫీజుల ద్వారా 96.99లక్షలు, పారిశుద్ధ్య విభాగం ద్వారా 59.57లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా 508లక్షలు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా 48.45లక్షలు కాగా, డిపాజిట రుణాల ద్వారా 166.50లక్షలు, క్యాపిటల్ ప్రాజెక్ట్ నిధులు క్రింద నాన్‌ప్లాన్ నిధులు 326.87లక్షలు, ప్లాన్ నిధులు 213.12లక్షలు, ఇతర నిధుల క్రింద 535లక్షలు ఆదాయం అంచనా నమోదు చేయబడినదని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ నాజ్మిన్ సుల్తానా మొబిన్, పాలక మండలి సభ్యులు కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ మంత్రికి ఆహ్వానం





ధర్మపురి,ఫిబ్రవరి 28 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రానికి తలామానికమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాదాయ శాఖ మంత్రి నిర్మల్ శాసనసభ్యులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ధర్మపురి దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. అనంతరం దేవాదాయ కమిషనర్ కు ఆహ్వానం అందించారు.

# పారమిత పాఠశాలలో ఘనంగా సైన్స్ డే

కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్): ప్రముఖ విజ్ఞానశాస్త్ర వేత్త సర్ సి.వి.రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని పారమిత పాఠశాలలో సైన్స్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ శాస్త్రవేత్తల వేషధారణ లో నిర్వహించిన ప్రదర్శన, జల వనరులను పొదుపుగా వినియోగించుకునే తీరు, థామస్ అల్వా ఎడిసన్ జీవిత చరిత్ర పై చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన దూరదర్శిని పరికరం, ఇన్ఫ్రారెడ్ లైటింగ్ సెన్సార్, హైడ్రాలిక్ బ్రేక్, విశ్వశక్తి పాలపుంతల గురించి చేసిన పరిశోధనలు పలువురిని





ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవరుచుకొని, ప్రతీ విషయంపై సమగ్ర అవగాహన తెచ్చుకొని భవిష్యత్తులో గొప్ప ఆవిష్కరణలు చేయాలని సూచించారు. శాస్త్రవేత్తల ఆవిష్కరణల గురించి విజ్ఞాన సముపార్జన చేసి ప్రతీ ఒక్క విద్యార్థి సొంత ఆవిష్కరణలను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, వియయం.ప్రసాద్, వినోద్ రావు, హనుమంతరావు, ప్రిన్సిపాళ్లు సంజయ్ భట్టాచార్య, శ్రీకర్, స్పెషల్ ఆఫీసర్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి



పెద్దపల్లి, ఫిబ్రవరి 28(మనం ప్రతినిధి): ప్రజలతో మమేకం తో కలిగి ఉంటూ, పోలీసులంటే ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని రామగుండం కమిషనర్ ఆర్.రాజేశ్వరీ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో పెద్దపల్లి జోన్ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమాశంలో సీపీ మాట్లాడుతూ నేరాలు జరిగిన అనంతరం వాటిని చేదించడం కన్నా, అప్రమత్తంగా ఉంటూ నేరాలను నిరోధించడమే ఉత్తమమని అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పనితీరుపై శాంతి భద్రతలు ఆధారపడి ఉంటాయని, ప్రతీ పోలీస్ అధికారి నాయకత్వం లక్షణాలు అలవర్చుకొని సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి పోలీస్ అధికారులతో పాటు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిపై పూర్తి అవగాహన ఉండాలని, తమ ప్రాంతంలో జరిగే చిన్న విషయం కూడా దృష్టికి రావాలన్నారు. సమాచారం అందిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తు సమాచారం ఉంటే నేర నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల పూర్తి వివరాలు, శాంతి భద్రతలు, నేరాల అదుపునకు తీసుకుంటున్న చర్యలు పోలీస్ అధికారులను అడిగితెలుసుకున్నారు. సీసీ కెమెరాల అవశ్యకతను ప్రజలకు వివరిస్తూ ఏర్పాటు చేసుకునేలా వారిని భాగస్వాములు చేయాలన్నారు. ప్రజలకు జవాబుదారి గా విధులు నిర్వహిస్తూ వారి మన్ననలు పొందేలా పోలీసు యంత్రాంగం పనిచేయాలని సూచించారు. పలు అంశాలపై అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈసమావేశంలో పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్, గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్, ట్రాఫిక్ ఏసీపీ బాలరాజ్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మోహన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, శ్రీనివాస్, సీసీ సీఐ శ్రీనివాస్‌రావు,ట్రాఫిక్ సీఐలు ప్రవీణ్‌కుమార్,అనిల్ కుమార్, సీసీ ఆర్సీ సీఐ బాబురావు, ఐటిసెల్ సీఐ కరుణాకర్,సైబర్ క్రైం సీఐ కరుణాకర్, టాస్క్ ఫోర్స్ సీఐ అశోక్‌కుమార్, పెద్దపల్లి జోన్ పరిధిలోని సీఐ, సీసీ శ్రావణ్‌కుమార్, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## కరీంనగర్ అభివృద్ధే ధ్యేయంగా అంచనా బడ్జెట్

మొదటి పేజీ తరువాయి..

కోట్ల రూపాయలు నిధులు వచ్చి అభివృద్ధి పనులు కొనసాగుతుండటం చాలా గర్వ కారణం అని కలెక్టర్ కర్ణన్ పాలకవర్గాన్ని ప్రశంసించినట్లు తెలిపారు. నగరపాలక సంస్థ లో ఎక్కడ నిధుల కొరత రాకుండ ఉండటానికి మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ లు ముఖ్య కారకులన్నారు. వారి సహకారంతోనే ఇంత గొప్ప బడ్జెట్ అంచనా వేసి ప్రజలకు అభివృద్ధి ఫలాలను మా పాలకవర్గం అందిమచడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి దశలో ముందుకు సాగుతున్న ఏకైక నగరం కేవలం కరీంనగర్ నగరపాలక సంస్థ అని కలెక్టర్ కొనియాడినట్లు తెలిపారు. కలెక్టర్ కర్ణన్ సలహాలు సూచనలను పరిగణలోకి తీస్కోని మా పాలకవర్గం ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు, టౌన్ ప్లానింగ్ ద్వారా వచ్చే ఆదాయంతో ఇతర ఆదాయ మార్గాలతో సొంత ఆదాయం ను మెరుగు పరిచి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తుందని స్పష్టం చేశారు. మా పాలకవర్గం నగరపాలక సంస్థ ఆదాయం పెంచుకునే దిశగా ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. మా పాలకవర్గం మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ సంపూర్ణ సహకారంతో ఇంకా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ.... అభివృద్ధి సంక్షేమం ముమదుకు సాగుతుందని స్పష్టం చేశారు. నిధులకు ఎలాంటి కొరత లేకుండా నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి... సుందర నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గత 3 సంవత్సరాల కాలం లో కరీంనగర్ రూపు రేఖలు మార్చుతూ... ఇంత మార్పు తెచ్చిన మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ లకు నగరపాలక సంస్థ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రాబోయే రోజుల్లో వీరిద్దరి మార్గ దర్శకత్వం లో మా పాలకవర్గం ఇంకా గొప్ప గొప్ప అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కరీంనగర్ ను రాష్ట్రం లో రెండో గొప్ప నగరంగా తీర్చిదిద్దుతుందని సునీల్ రావు స్పష్టం చేశారు. కలెక్టర్ కర్ణన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా కరీంనగర్ నగరపాలక సంస్థ 621 కోట్ల రూపాయల అంచనా బడ్జెట్ ను రూపొందించడం గర్వకారణమన్నారు. బడ్జెట్‌ను రూపొందించిన మేయర్ సునీల్ రావు, పాలకవర్గ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 2014 నుండి 2024 వరకు అన్ని అభివృద్ధి పనుల నిధులు కలుపుకొని 2500 కోట్ల రూపాయల పనులు నగరంలో జరుగుతుండటం అభినందనీయమన్నారు. కేవలం నాలుగు లక్షల జనాభా ఉన్న కరీంనగర్ నగరపాలక సంస్థ ఎక్కడ లేని విధంగా ఇంత గొప్ప అంచనా బడ్జెట్ ను రూపొందించలేదని కొనియాడారు. మేయర్, కమిషనర్, పాలకవర్గం నగరపాలక సంస్థ సొంత ఆదాయం పెంపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నగరపాలక సంస్థ కు వివిధ పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తో పాటు ఇతర అధాయ మార్గాలను అన్వేషించుకొని ప్రస్తుతం ఉన్న 75 కోట్ల ఆదాయం ను పెంచాలని కోరారు. ముఖ్యంగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూనే పాలకవర్గం సమన్వయంతో ప్రజలకు సేవలందించాలన్నారు. ఇవే కాకుండా డివిజన్ల లో మాడ్రన్ పార్కులను, వెజ్ నాన్ వెజ్ మార్కెట్లను, స్ట్రీట్ వెండింగ్ జోన్స్ లాంటి వియయాల పై దృష్టి పెట్టి వాటిని నిర్మాణం చేస్కోవాలన్నారు. అంతేకాక తెలంగాణ క్రీడా ప్రాంగణాలను కూడ అభివృద్ధి చేయాలన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ చర్యలు చేపడుతూ....ప్రజలకు పరిశుభ్ర వాతావరణం కల్పించాలన్నారు. డివిజన్ల లో అందమైన పార్కులను, వాకింగ్ ట్రాక్ లను అభివృద్ధి చేసి ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేయాలని పాలకవర్గాన్ని కోరారు. కమర్షియల్ టాక్స్ వసూలు, ఫంక్షన్ హాల్స్, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు, హాస్పిటల్స్ పై దృష్టి పెట్టి పన్నులు వసూలుతో ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్, కమిషనర్ సేవా ఇస్లావత్, పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# పోలీసులు పరస్పర సహకారంతో ముందుకుసాగాలి

## కరీంనగర్ సిపి ఎల్ సుబ్బరాయుడు



కరీంనగర్ బ్యూరో, పిబ్రవరి 28 (మనం న్యూస్): అన్నిస్థాయిలకు చెందిన పోలీసులు విధినిర్వహణ సందర్భంగా క్రమశిక్షణతో మెదులుతూ పరస్పర సహకారంతో ముందుకుసాగాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు అన్నారు. విధినిర్వహణ సందర్భంగా ఎదురయ్యే సవాళ్ళను అధిగమించేందుకు మానసికంగా, శారీరకంగా సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. మంగళవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని ఓపెన్ ఎయిర్ థియేటర్ ఆవరణలో సిటి ఆర్మ్డ్ రిజర్వ్ (సిఏఆర్) పోలీసుల సమస్యలను తెలుసుకోవడం కోసం దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ పోలీసుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత నిస్తామన్నారు. సమర్ధవంతమైన సేవలందించడం ద్వారా పోలీసులకు గుర్తింపు లభిస్తుందని చెప్పారు.

విధినిర్వహణ సందర్భంగా ప్రణాళికబద్ధంగా ముందుకుసాగితే సఫలీకృతం కావడం జరుగుతుందని తెలిపారు. అన్నిస్థాయిలకు చెందిన పోలీసులు ఏవైనా సమస్యలు ఉన్నట్లైతే తన దృష్టికి తీసుకరావాలని, ఎళ్ళవేళలా ఉన్నతాధికారులు అందుబాటులో ఉంటూ పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. వివిధ స్థాయిలకు చెందిన అధికారులు, సిబ్బంది దృష్టికి తీసుకవచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని పోలీస్ కమీషనర్ హామీ ఇచ్చారు. అనంతరం బడాఖానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (శాంతిభద్రతలు) ఎస్ శ్రీనివాస్, ఏసిపిలు సి ప్రతాప్, జె. విజయసారధి, పి కాశయ్య, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు బి సంతోష్ కుమార్, యం రవీందర్, ఆర్ఐ లు సురేష్, జానిమియా, మల్లేశం, మురళీ, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయండి

## అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



కొత్తపల్లి ఫిబ్రవరి 28 (మనం న్యూస్): మన ఊరు మన బడి లో చేపట్టిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ కరీంనగర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కరీంనగర్ మండలం మొగ్దుంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. మన ఊరు మనబడి కార్యక్రమం లో భాగంగా పాఠశాలలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



తిమ్మాపూర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలోని నేదునూరు గ్రామంలో మంగళవారం సర్పంచ్ వడ్లూరిశంకర్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల తహశీల్దార్ కోరం కనుకయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడని, వారిని ఆదర్శంగా తీసుకుంటూ గ్రామంలో అందరూ కుల, మత భేదం లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రజలతో సహ పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిరణ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి, ఉపసర్పంచ్ కాల్వ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు సదికుమార్, భారతమ్మ, అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్య క్షులు కోరేపు లక్ష్మణ్, వద్దిరాల అభిలాష్, చంద్రారెడ్డి తో పాటు అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, గ్రామైక్య సంఘం మహిళలు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి28( మనం న్యూస్): దృష్టిలోపం ఉన్న ప్రతి ఒక్కరూ కంటివెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తనుగుల సర్పంచ్ చిలుముల వసంత రామస్వామి అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలం తనుగులగ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అందత్వాన్ని నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వాసాల నిరోషా రామస్వామి, ఉప సర్పంచ్ ప్రియాంక మహేష్, ఇచ్ఛిట చైర్మన్ పోల్సాని వేంకటేశ్వర్ రావు, మెడికల్ ఆఫీసర్స్ సనా, మౌనిక, కార్యదర్శి భద్రయ్య,వార్డు సభ్యులు జక్కే ప్రతాప్, శారద,శ్రీలత,శ్రీనివాస్, లావణ్య ఏఎన్ఎం మణెమ్మ, ఆశా వర్కర్ సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)ః జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ (24)అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అనారోగ్యంతో బాధ భరించలేక మనస్థాపం చెందిన ఆయన ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫంక్షన్ హాల్ ప్రారంభం



మెట్పల్లి, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)ః మండలంలోని రామలచ్చక్కపేట గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్మించిన నూతన ఫంక్షన్ హాల్ ను మంగళవారం జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్రావు మాట్లాడుతూ గ్రామస్తులందరూ కలిసి ఫంక్షన్ హాల్ నిర్మించడం గర్వించదగ్గ విషయమన్నారు. అందరూ కలసికట్టుగా ఉంటే సాధించలేనిదేమీ ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎంపిపి మారు సాయి రెడ్డి, సర్పంచ్ గజ్జెల నరేష్, ఉపసర్పంచ్ పాలెపు రాజగంగారం, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆలోచింపజేసిన వైజ్ఞానిక సదస్సు

కరీంనగర్ ,ఫిబ్రవరి 28( మనం న్యూస్): నగరంలోని జాన్సన్ గ్లోబల్ హైస్కూల్ లో మంగళవారం సైన్స్ ఫేర్-2023 పేరుతో నిర్వహించిన వైజ్ఞానిక సదస్సు అందరిని ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమాన్ని ఎస్ ఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రామకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను తిలకించి వారికి అభినందలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అందరి జీవితాలలో విద్యార్థి దశ అనేది ఎంతోకీలకమైనదని పట్టుదలతో ఒక నిర్ధిష్ట అశయాన్ని సాధించటానికి కృషి చేయాలని తెలిపారు. నేటి విద్యార్థులే రాబోయే రోజులో మన బావి భారత దేశ నిర్మాతలు అని తెలిపారు. తమ అవిష్కరణలతో మన దేశ ప్రతిష్టను పెంచాలని ఈ సంధర్భంగా తెలియజేశారు. తమకు నచ్చిన రంగాన్ని ఎన్నుకొని ఆ రంగంలో నిష్ణాతులుగా ఎదగాలని కాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన నాగార్జునసాగర్, మానేరు ప్రాజెక్ట్ , జీర్ణవ్యవస్థ, సౌరశక్తితో నడిచే కారు, హరితహారం, పర్యవరణానికి సంబంధించిన ప్రయోగాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి, యం.వి వరప్రసాద్ , సింహచలం హరిక్రిష్ణ , కె. రాంరెడ్డి, వంగల సంతోష్ రెడ్డిలు, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిందండ్రులు పాల్గొన్నారు.

# వాణి నీకేతన్లో

# జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు



కరీంనగర్ కలెక్టరేట్ ,ఫిబ్రవరి28 (మనంన్యూస్)జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించు కొని మంగళవారంనగరంలోని వాణిని కేతన్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన విషయాలపైన విద్యార్థులకు ఉపన్యాసం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శాతవాహన యూనివర్సిటీ ఉఇ మెంబర్ శ్రీమతి ఐ దీపిక గారు హాజరయ్యారు. విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకొని కొత్త కొత్త విధానాలను అవలంబించి నూతన ఆవిష్కరణలను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి వేణుగోపాల్ రెడ్డి గారు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెలకు ఉచిత మందుల పంపిణీ



ఇల్లంతకుంట ఫిబ్రవరి 28 (మనం న్యూస్): ఇల్లంతకుంట మండలం లోని అనంతగిరి గ్రామంలో నట్టల నివారణ ఉచిత మందుల కార్యక మాన్ని వెటర్నరీ డాక్టర్ తో పాటు సర్పంచ్ పల్లె నర్సింహా రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారులందరూ గొర్రెలలో నట్టల నివారణ మందులను గొర్రెలకు వేయించాలని కోరారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలకిషన్ మరియు గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### -ఎస్ ఐ దేశ్ చంద్రశేఖర్



శంకరపట్నం ఫిబ్రవరి 28(మనం న్యూస్): పాఠశాలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులు వీడియో గేమ్‌లు తగ్గించి గ్రౌండ్ గేమ్‌లు ఆడాలని కేశవపట్నం ఎస్ ఐ దేశ్ చంద్రశేఖర్ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా మనం న్యూస్‌తో ఎస్ ఐ దేశ్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన సదస్సు అవసరమని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఇంట ర్నెట్ వాడకంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ లో ఇంటర్నెట్ వాడడం ఎక్కువైందని, అపరిమి తంగా వాడుతున్న వారే ఎక్కువగా సైబర్ క్రైమ్ బారిన పడుతున్నార న్నారు. ఇలాంటి వారంతా సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. లాటరీ వచ్చిందని, కూపన్స్ వచ్చాయని ఆన్లైన్లో సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అపరిచితులు ఎవరైనా ఫోన్ చేసి తమ ఆధార్ నెంబర్, బ్యాంకు అకౌంటు నెంబర్, ఓటిపి నెంబర్లు చెప్పమని కోరితే అటువంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా విద్యార్థులను మానసికంగా, శారీరకంగా వేధించినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్ నెంబర్ కు 100 డయల్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## విగ్రహాఆవిష్కరణకు అందరూ ఆహ్వానితులే

### ఎన్‌పీడీసీఎల్ ఎస్ఇకి ఆహ్వానం

### ప్రజా సంఘాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్



పెద్దపల్లి, ఫిబ్రవరి 28(మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా కూడలిలో బొంకూరి భాగ్యలక్ష్మి-సురేందర్(సన్ని) ఏర్పాటు చేసిన మాన్యవార్ కాన్షిరామ్ విగ్రహావిష్కరణ మహోత్సవం ఈనెల 4న కానిరామ్ సోదరీ స్వరన్ కౌర్ చేతుల మీదుగా జరుగనున్న ఈమహాకార్యానికి రావాల్సిందిగా పెద్దపల్లి జిల్లా ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండింగ్ బొంకూరి సుదర్శన్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్‌లను కలిసి ఆహ్వాన పత్రికలను మంగళవారం అందించారు. ఈమహాకార్యానికి అందరూ ఆప్తులు రావాల్సిందిగా ఆప్తులందరికి ఆహ్వాన పత్రికలను తెలంగాణ ప్రజా సంఘాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ (సన్ని) పంపిణి చేశారు.

# దేశ సంపదనను లూటీ చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

కరీంనగర్ కలెక్టరే ట్, ఫిబ్రవరి 28(మనం న్యూస్): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు కారు చౌకగా దోచిపెడుతూ దేశాన్ని లూటీ చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవరెడ్డి ఆరోపించారు.మంగళవారం రోజున సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి,అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ ఏవోకు అందజేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, బడుగు,బలహీన వర్గాలకు ఎంత మాత్రం ఉపయోగకరంగా లేదని కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉందన్నారు.దేశంలో మతోన్మాద దాడులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ప్రశ్నించే రచయితలను, కవులను, కళాకారులను, మీడియాను, నటులను, జర్నలిస్టును బెదిరించడం, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థల చేత దాడులు చేయిస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం బాగా పెరిగిపోయిందని ఉపాధి కల్పన రంగాలకు ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలని డిమాండ్ చేశారు.ఐదు కేజీల ఉచిత బియ్యం తో పాటు ఐదు కేజీల సబ్సిడీ బియ్యం స్కీంను పునరుద్ధరించాలన్నారు.ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు పెంచాలని, కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఆహారం, మందులపై జీఎస్టి రద్దు చేయాలని,స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు అన్ని రకాల వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు నిర్ణయించి పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రైతులకు రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, కార్మిక హక్కులు హరించి వేసే విధంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన ప్రతి




ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి,వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్,ఎడ్ల రమేష్, జి రాజేశం, శనిగరపు రజనీకాంత్, శీలం అశోక్, డి నరేష్ జిల్లా నాయకులు వడ్ల రాజు,కవంపల్లి అజయ్,ద్యావ అన్నపూర్ణ,జి తిరుపతి నాయక్, గజ్జల శ్రీకాంత్, రాఐకంటి శ్రీనివాస్, గుండేటి వాసుదేవ్, మాతంగి శంకర్, పున్నం రవి, కనకరాజు, బోడా మోహన్, రవీందర్ నాయక్, సిహెచ్ రాములు, సురేష్, వినయ్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో బిజేపి స్ట్రీట్ కార్నర్ సమావేశం



వీణవంక-ఫిబ్రవరి 28 (మనం న్యూస్): మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో బూత్ నెంబర్ (113,114) లో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్ట్రీట్ కార్నర్ సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ కరోన కష్టకాలంలో దేశ ప్రజలందరికి ఉచితంగా వ్యాక్సిన్ అందించారని గుర్తు చేశారు.గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పల్లె ప్రకృతి వనాలు, వైకుంతధామాలు ,ఉచితరేషన్ బియ్యం, ఆయుష్మాన్‌భారత్, లాంటి సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు చేపట్టారని,దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందంటే ఆ ఘనత ప్రధాని మోడి కి దక్కుతుందన్నారు.రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ పాలన గూర్చి ప్రజలకు తెలిపేందుకే ఈ స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించడమైందన్నారు. కెసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో భారీగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై ఎనలేనిభారం మోపారని ఆరోపించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన గూర్చి ప్రజలు ఏవగించుకుంటున్నారని అన్నారు. రామగుండంలో మూతపడ్డ ఎరువుల ప్యాక్టరీని పునఃప్రారంభించి 63వందల కోట్ల రూపాయలతో యూరియ తయారీ, 84వందల కోట్ల రూపాయలతో 4వేల మెగా విద్యుత్ ప్రాజెక్టు,కిసాన్‌సమ్మాన్ నిధి కింద 80 కోట్లు రూపాయలు రైతుల ఖాతాలో జమచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొంగోని సదానందంగౌడ్, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సంది సురేందర్‌రెడ్డి,ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు బొంగోని ఎల్లాగౌడ్, వార్డుసభ్యులు గట్టు కుమార్‌తో పాటు బిజేపి కార్యకర్తలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటోమేటిక్ స్టార్టర్‌లు తొలగించడంపై నిరసన,దర్నా



దర్మారం ఫిబ్రవరి28 (మనం న్యూస్): రైతుల పొలాల వద్ద ఆటోమేటిక్ స్టార్టర్ లు రైతుల అనుమతి లేకుండా విద్యుత్ శాఖ ఆధికారులు తొలగించడాన్ని నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన,ధర్నా చేశారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన్లా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెబుతూ,నాణ్యమైన విద్యుత్ ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ఎండా కాలం సమీపించడం తో విద్యుత్ సరఫరా సరిపడా రాకపోవడంతో పంట పొలాలకు సాగు నీరు సరఫరా అందడం లేదని, ఆటోమేటిక్ స్టార్టర్ లు రైతుల అనుమతి లేకుండా తొలగించి,వాటిని పనికి రాకుండా వైర్లు కట్ చేయడం తో రైతులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా స్థానిక మంత్రి స్పందించి ఆటోమేటిక్ స్టార్టర్ ల తొలగింపు ప్రక్రియ వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, బ్లాక్-2 కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంధం మహిపాల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు మోటపలుకుల అశోక్,సీనియర్ నాయకులు కాంపెల్లి రాజేశం, మెండే మహేందర్,నారా లక్ష్మణ్,పోల్ దాసరి సంతోష్,మహమ్మద్ అష్రాఫ్,గౌడ గోవింద్,సున్నం రాజయ్య,కట్ట సత్యం,బొబ్బిలి రాకేష్,సిరికొండ మహేందర్, స్వర్గం భూమేష్, నరేష్,లావుడ్యా కుమార్,గాజుల విజయ్,గెల్లు శ్రీనివాస్,తుమ్మ నరేశ్,తిరుపతి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం



వీణవంక-ఫిబ్రవరి28 (మనంన్యూస్) : మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలి కల విద్యాలయం నందు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించారు. సైన్స్‌కు సబంధించిన అంశాల పట్ల క్విజ్, వైజ్ఞానిక మేళ, రంగోళి, శాస్త్రజ్ఞుల చరిత్ర, వైజ్ఞానిక పరికరాలు, పుస్తకాల ప్రదర్శన ,వ్యాసరచన,చిత్రలేఖనం, పేయింటింగ్, టైలరింగ్, డ్రాఫ్ట్ మెటిరియల్‌తో అలంకరణ వస్తువుల ప్రదర్శన జరిగింది. పోటీల్లో గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎలిగేటి లావణ్యబహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా సైన్స్ మేళ



## చీకటి నుంచి వెలుగులోకి తీసుకువేళ్లే సాధనమే సైన్స్
## చిన్నారుల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి
## జిల్లా విద్యాధికారి డి.మాధవి

పెద్దపల్లి, ఫిబ్రవరి 28(మనం ప్రతినిధి): సివి రామన్ తన పరిశోదనా పలితాన్ని ధృవీకరించిన రోజును పురస్కరించుకొని, దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి సివి రామన్ అని,జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటామని జిల్లా విద్యాధికారి డి. మాధవి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సివి రామన్ ఆవిష్కరించిన తర్వాత ప్రపంచ దేశాల సరసన మన భారతదేశాన్ని నిలిపినారని గుర్తు చేశారు. పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థీనీ, విద్యార్థులు వారి వారి మేథస్సు ఉపయోగించి వివిధ రకాల ప్రయోగాలు, ప్రదర్శనను చేశారు. అందులో భాగంగా వాల్ కొనిక్ ఎరప్షన్, డయాలసిస్ మిషన్, వాటర్ ప్యూరిఫయర్, విండ్ మిల్స్, అనాటమి ఆఫ్ హ్యూమన్ బాడీ, హైడ్రాలిక్ జేసీబీ, పాలినేషన్, ఫైర్ అలారం,స్ట్రక్చర్ ఆఫ్ బ్రెయిన్ ఇలాంటి ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. జిల్లా విద్యాధికారి మాధవి, సైన్స్ అధికారి బి.రవినందన్ విద్యార్థులు చేసిన ప్రయోగాలను తిలకించి విద్యార్థీనీ, విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు ఈలాంటి ప్రయోగాలు చేయడంతో ఆలోచన శక్తి, విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,రజిని కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్,సదానందం, రాబర్ట్ పవన్ నందిని వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి-ఎమ్మెల్యే రసమయి



తిమ్మాపూర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం మాహాత్మా నగర్ గ్రామంలోని రాంలీలా మైదానంలో ఈనెల 6న, నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాల నిసహకరించాలని మానకొండూర్ ఎమ్మెల్యేడా.రసమయి బాలకిషన్ కోరారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం లో తిమ్మాపూర్ మండలంలోని మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా రసమ యి మాట్లాడుతూ అంత ర్జాతీయ మహిళా దినోత్స వం సంధర్భంగా సామాజిక సేవా, కళా విశిష్ట సేవలందించిన మానకొండూర్ నియోజకవర్గంలోని మహి ళలకు శ క్తి పురస్కారాలను అందించనున్నారని తెలిపారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కవిత, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, తదితర ముఖ్య నాయకులు హాజరవుతారని, అదే విధంగా టివి యాంకర్ ఉదయభాను, శివపార్వతి తో పాటు ప్రముఖ సీరియల్ నటీమణులు హాజరు కానున్నా రని, గొప్ప సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పా టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వేడుకలకు మానకొం డూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి మహిళలు భారీ సంఖ్యలో తరలి రావడానికి కృషి చేయాల ని, ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో భాగస్వాములు కా వాలని ఎమ్మెల్యే రసమయి కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూ ర్ ఎంపీపీ కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలుక అనిత-ఆంజనేయులు, మహాత్మానగర్ సర్పంచ్ జక్కని శ్రీవాణి-రవీందర్, వైస్ ఎంపీపీ ఎల్ వీరారెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా సంఘాల నాయ కులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# సదరం స్లాట్ సమయాన్ని పెంచాలి

## కాంగ్రెస్ నాయకుడు మధుకర్‌రెడ్డి



వీణవంక-ఫిబ్రవరి 28 (మనం న్యూస్) : సదరం స్లాట్ సమయాన్ని పెంచాలని రెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు జున్నూతుల మధుకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలో ఉన్న నాలుగు మీ సేవా కేంద్రాల వద్ద వివిధ రకాల వైకల్యం ఉన్న వారు గత సోమవారం ఉదయం 6గంటలకు మీ సేవా కేంద్రాలకు వచ్చి మధ్యాహ్నం 12 గంటల వరకు సదరం స్లాట్ బుకింగ్ కోసం వేచి ఉన్నారని వీరి ఆశలను అడియాశలు చేస్తూ మండలం నుండి స్లాట్‌బుకింగ్‌లో కేవలం ముగ్గురికి మాత్రమే అవకాశం కల్పించడమేంటని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ప్రశ్నించారు. స్లాట్‌బుకింగ్ కొరకు మండలం నుండి దాదాపు ఏడువందల మంది వేచిఉన్నారని , గత ఎనిమిది నెలలుగా స్లాట్ బుకింగ్ కోసం మీ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారని వారి వ్యధలను పట్టించుకునేవారు లేరని, జిల్లా వ్యాప్తంగా కేవలం 40మందికి మాత్రమే కేటాయించడం విడ్డూరంగా ఉందని ,అలాగే సదరంలో రెన్యూవల్స్ కూడా కావడంలేదని అన్నారు. ఈ విషయంపై జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులతో పాటు జిల్లా గ్రామీన అభివృద్ధి శాఖ అధికారులు సంయుక్తంగా సదరంలో స్లాట్ బుకింగ్ కోటాను పెంచాలని డిమాండ్ చేశారు.

# పాలసేకరణ కేంద్రాలను అధికారులు తనిఖీ చేయాలి



వీణవంక-ఫిబ్రవరి 28 (మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో వినియోగదారులకు పాలను సరఫరా చేసే కంపెనీలు పుట్టగొడుగుల్లా వెలిసాయని అందులో ఎక్కువ కంపెనీలు అందిస్తున్న పాలలో కల్తీ జరుగుతుందని అధికారులు పాలసేకరణ కేంద్రాలతోపాటు కంపెనీలను తనిఖీ చేయాలని మండల బిజేపి పార్టీ నాయకుడు మోర్తాల రఘువ రణ్ అన్నారు. మంగళవారం హిమ్మత్‌నగర్‌లో ఆయన మట్లాడుతూ గత కొంతకాలంగా పాలను సరఫరా చేస్తున్న ప్రముఖ కంపెనీ పై పలు జిల్లాలో అధికారులు కేసులు నమోదు చేసి చేతులు దులుపు కున్నారని అదే కంపెనీ జిల్లాలో దాదాపు 60శాతం మేర పాలను సరఫరా చేస్తుందని అన్నారు. ఈ పాలలో వైద్య పరీక్షలకు ఉపయోగించే ఫార్మల్డ్‌డిహైడ్ ద్రావణాన్ని పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండడానికి కలుపుతున్నారని, ఈ పాలు ,పెరుగు తీసుకోవడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పాల సేకరణ కేంద్రాల వద్ద కూడా డబ్బు ఆశతో కొందరు కల్తీలు చేస్తున్నారని, జిల్లా ఆహార తనిఖీ అధికారులు పాలసేకరణ కేంద్రాలతో పాటు కంపెనీలపై విస్తృతస్థాయిలో తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కళాకారులచే శ్రీ రామాయణ ఘట్టాల ప్రదర్శన

వీణవంక-ఫిబ్రవరి28 (మనంన్యూస్): సమాజంలో భక్తిభావం పెంపొందించేవిధంగా శ్రీమద్రామాయణం గురించి ప్రజలకు సం పూర్ణంగా వివరించాలనే ఉద్దేశ్యంతో శ్రీ రామాంజనేయ భక్త మం డలి ఆధ్వర్యంలో నేటి నుండి నాలుగు రోజుల పాటు మం డలం లోని ఘన్ముక్ల గ్రామంలో చిరుతల రామాయణం, దశరథపు త్ర కామేష్టియాగం, శ్రీ సీతారాముల కల్యాణం, కిష్కిందకాండ ,వాలి వధ, వారధినిర్మాణం,రావణ వధ ఘటాలు ప్రదర్శించబడునని గ్రామ సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డి, జిల్లా ఎంపిటీసీల ఫోరం నాగిడి సంజీవరెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు వసంతాలకొకసారి చిరుతలరామాయణం కళాకారులచే గ్రామంలో నిర్వహించబడుతుందని తెలిపారు. శ్రీరా మపట్టాభిషేకంతో ఈ కార్యక్రమం ముగుస్తుందని, ఈ రామాయణ ఘట్టాలలో గ్రామ కళాకారులు వివిధ పాత్రల వేషధారణలతో కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించడం జరుగుతుందని,గ్రామస్తులతో పాటు పరిసరగ్రామస్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించాలని కోరారు.

# గాలిపల్లిలో ఘనంగా సైన్స్ దినోత్సవం



ఇల్లంతకుంట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)ః జాతీయ సైన్స్ దినో త్సవాన్ని పురస్కరించుకుని గాలిపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 11 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్సిబిట్స్ ప్రదర్శన, క్విజ్ పోటీలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా సైన్స్ ఎక్సిబిట్స్ లో వాటర్ సైకిల్ ప్రదర్శించిన కందిక ట్కూర్ పాఠశాలకు ప్రథమ బహుమతి లభించగా, ద్వితీయ బహు మతి పవన విద్యుత్ ప్రదర్శించిన వంతడుపుల విద్యార్థులు గెలు చుకున్నారు. తృతీయ బహుమతిని పత్తి కుంటపల్లి గాలిపల్లి పాఠశా లల విద్యార్థులు గెలుచుకున్నారు. అనంతరం పాఠశాలల వారీగా క్విజ్ పోటీలు నిర్వహించగా గాలిపల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రథమ బహుమతి, ఎంపిపిఎస్ కందికట్కూర్, పత్తి కుంటపల్లి పాఠశాలలు సంయుక్తగా ద్వితీయ బహుమతి గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో మాజీ మండల విద్యాధికారి బాలనాగాచారి, ఎస్ఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్, సంపత్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ వార్షికబ్రహ్మోత్సవాలు

వీణవంక-ఫిబ్రవరి28 (మనంన్యూస్) : మండలంలోని చల్లూరు గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగో పాలస్వా మి వారి అధ్యాయానోత్సవ ప్రయుక్త వార్షిక బ్రహ్మోత్స వాలు ఆలయ అర్చకులు కలకుంట్ల మధుసూదనచార్యులు ,మురళికృ ష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 26 న అంకుర్పాణతో ప్రారంభమైన వేడుకలు మార్చి 9న శ్రీ పుష్పయాగంతో బ్రహ్మో త్సవ వేడుకలు ముగిస్తాయని ఆలయ అనువంశిక ధర్మకర్త మా దాడి మాధవరెడ్డి తెలిపారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కపకు పాత్రులు కాగలరని కోరారు.

# పదవీ విరమణ పొందిన మున్సిపల్ కార్మికునికి సన్మానం



మెట్‌పల్లి, ఫిబ్రవరి 28 (మనం న్యూస్)ః పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహించి మంగళవారం పదవీ విరమణ పొందుతున్న మెట్ పల్లి మున్సిపల్ కార్మికుడు బూరం శంకర్‌ను చైర్‌పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్‌తో పాటు మున్సిపల్ అధికారు లు, సిబ్బంది శంకర్‌కు శాలువాలు, పూలదండలతో సన్మానం చేశారు. అనంతరం సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉద్యోగం లో భాగంగా రిటైర్మెంట్ తప్పనిసరన్నారు. పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహించిన భూరం శంకర్ ప్రజల మన్ననలు పొందారన్నారు. ప్రతి ఒక్కరూ అతని లాగే పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిని చంద్రశేఖర రావు, ఇంఛార్జి కమిషనర్ డి.రాజ్ కుమార్, మేనేజర్ వెంకటలక్ష్మి, ఇంచార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ఆర్వో ఉమాదేవి, ముజీబ్, మున్సిపల్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం



గంభీరావుపేట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను గంభీరావుపేట మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన నమూనాలను సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఇటీవల నిర్వహించిన పాఠశాల ఎన్నోవేషనల్ చాలెంజ్ లో పాల్గొన్న విద్యార్థులకు ఈ సందర్భంగా సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, విద్యా కమిటీ చైర్మన్ అబ్దుల్ రహీం, సైన్సు ఉపాధ్యాయులు నరసింహ రాజు, ఉపాధ్యాయులు సుమలత, సంగీత, హరీష్, రిజ్వాన్, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు. దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తడి, పొడి పద్ధతి సాగుతో అధిక లాభాలు

### క్లస్టర్ అధికారి కొండల్ రెడ్డి



ఇల్లందకుంట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్): తడి పొడి పద్ధతిలో వరి సాగుతో అధిక దిగుబడులు వచ్చి రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని క్లస్టర్ అధికారి కొండల్ రెడ్డి, ఏఈఓ తిరుపతి, మండల కో-ఆర్డినేటర్ సుమలత తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో టేకుర్తి గ్రామపంచాయతీ ఆవరణలో పద్మపాని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తడి పొడి సాగు నీటి యజమాన్యంపై రైతుల అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలంలో నీరు పెట్టడం, ఆరబెట్టడం పద్ధతులను అవలంభించడం ద్వారా వరి సాగులో 15 నుంచి 30 శాతం నీటి వినియోగం తగ్గుతుందని తెలిపారు. వాతావరణ కాలుష్య కారకమైన మీథేన్ వాయువు విడుదల కూడా ఈ పద్ధతిలో తగ్గుతుందన్నారు. ఈ విధానంలో వరి సాగు చేయడం ద్వారా వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది చేను కిందకు పడిపోకుండా ఉంటుందని, చీడపీడల బెడద తగ్గుతుందని తెలిపారు. రైతులు యజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఐలయ్య, గ్రామ పెద్దలు వాసు, జితేందర్, హరీష్, సుమన్, మణి, కిషన్, రైతులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం



ధర్మపురి, ఫిబ్రవరి 28 మనం న్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రోజున మండలం అధ్యక్షులు ఎడ్ల చిట్టిబాబు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలం సర్పంచులు,ఎంపీటీసీలతో స్వచ్ భారత్ మిషన్ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ,అధికారులు పాల్గొన్నారు.

# కొనసాగుతోన్న భూనిర్వాసితుల ఆందోళన

## తొమ్మిదో రోజుకు చేరిన నిరవధిక ధర్నా



గంభీరావుపేట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్): గంభీరావు పేట మండలం నర్మాల గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల నిర్మాణం సందర్భంగా భూములు కోల్పోయిన రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతుల ఆధ్వర్యంలో జరుగుతోన్న ధర్నా కార్యక్రమాలు మంగళవారంతో తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. రైతుల నుంచి ప్రభుత్వం తీసుకున్న భూములకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం 23 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, భూములు కోల్పోయిన కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వము ఉద్యోగం కల్పించి భూములలో పెంచుకున్న చెట్లకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే వరకు ధర్నాను విరిమించేది లేదని తేల్చి చెపుతున్నారు. మంగళవారం నిర్వహించిన ధర్నా సందర్భంగా శిబిరం ఎదుట వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి బిజెపితో పాటు పలు పలు పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రోళ్ల రాజు, నర్సింలు, కళ్యాణ్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను బహిరంగంగా శిక్షించాలి

### ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రాజు



మెట్‌పల్లి, ఫిబ్రవరి 28 (మనం న్యూస్): ప్రీతి మృతికి ప్రధాన కారణమైన సైఫ్‌ను బహిరంగంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు డిమాండ్ చేశారు. అమాయకురాలి చావుకు కారణమైన సైఫ్ డాక్టర్ పట్టాను రద్దు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రీతి మృతికి నివాళ్లు అర్పిస్తూ స్థానిక పాత బస్టాండ్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్లనే ప్రీతి చనిపోయిందని మండిపడ్డారు. ప్రీతి ఆత్మహత్యకు బాధ్యుడైన సైఫ్ ను ఉరితీయాలని డిమాండ్ చేశారు. ప్రీతి జీవించి ఉంటే మెడికో విద్యార్థిగా మంచి భవిష్యత్తు ఉండేదని, అలాంటి వైద్యురాలి మరణానికి ప్రభుత్వం కేవలం 30 లక్షల పరిహారం ప్రకటించి చేతులు దులుపుకోవడం సరైంది కాదన్నారు. ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని అమలు చేయకుండ ప్రీతి మరణానికి పరోక్షంగా కారణమైన ప్రిన్సిపాల్, సూపరిండెంట్ లను కఠినంగా శిక్షించి ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉన్నత స్థాయి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జరుపుల రాయల్ నాయక్, నల్ల పురుషోత్తం, గోరుమంతుల సురేందర్, దయ్య రఘువీర్, ఆగమయ్య, శ్యామ్, అశోక్, గోవింద్ నాయక్, సుధాకర్ నాయక్, రాజేందర్ నాయక్, రమేష్ నాయక్, స్కైలాబ్ నాయక్, యల్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ



కరీంనగర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్): నగరంలోని మొతజీఖానా అంగన్వాడీ సెంటర్‌లో చైల్డ్ లైన్ 1098, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ మారుతీనగర్ సెక్టార్ అంగన్వాడీ టీచర్లకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి బి.సుజయ్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలు, మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలు, చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా ఆపదలో ఉంటే 1098 నెంబర్‌కు గానీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థను గానీ సంప్రదించాలని సూచించారు. చైల్డ్ లైన్ 1098 జిల్లా కో-ఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతూ పిల్లలకు తల్లితండ్రుల తర్వాత అంగన్వాడీలోనే ఎక్కువ విషయాలు నేర్చుకుంటారన్నారు. ఈ నేపథ్యంలో ఆడపిల్లలకు సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ గురించి అంగన్వాడీ టీచర్స్ తెలియపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ సిడిపిఓ ఉమారాణి, సూపర్‌వైజర్ అరుణ, న్యాయవాది తిరుమల, లీగల్ కౌన్సిల్ మెంబర్లు మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం

కరీంనగర్, ఫిబ్రవరి 28 (మనం న్యూస్): నగరంలోని పశ్చిమ జోన్ 17, 18, 38 వ డివిజన్‌లలో శక్తి కేంద్రం ఇంచార్జి జాడి బాలారెడ్డి, బూత్ అధ్యక్షులు చంద్రగిరి వేణు, శక్తి కేంద్రం ఇంచార్జి కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి నాయకులు జానపట్ల స్వామి, బండారి గాయత్రిలు మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతోందన్నారు. బంగారు తెలంగాణను సాధిస్తామని నమ్మబలికిన కెసిఆర్ కుటుంబం వారి జీవితాలనే బంగారు మయం చేసుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అందిస్తోన్న కోట్లాది రూపాయల నిధులను పక్కదారి పట్టిస్తూ, కేంద్రాన్ని అపవాదు చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. నరేంద్ర మోడీ కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 13వ విడత 16వేల800 కోట్ల రూపాయల నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో విఫలమైందని, మహిళలు, యువకులపై నడిరోడ్లపైన దాడులు చేస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి, ప్రజా సంక్షేమ పాలనను అందించే బిజెపికి మద్దతు పలకాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, బూత్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి ,దుర్గం ఆంజనేయులు, నాంపల్లి శంకర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కాల్వ పూర్ణచందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అనంతగిరి పోచమ్మ దేవాలయ హుండీ లెక్కింపు



ఇల్లంతకుంట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్): అనంతగిరి గ్రామ ముత్యాల పోచమ్మ దేవాలయం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం 4లక్షల70వేల225 రూపాయలు, 33 గ్రాముల బంగారం, 80 గ్రాముల వెండి సమకూరినట్లు ఆలయ ఇవో మారుతీరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె నర్సింహారెడ్డి, ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ బాలకిషన్, ఆలయ ప్రధాన అర్చకులు చెల్పూరి సత్తయ్యచార్యులు, చెల్పూరి రాజుచార్యులు, ఆలయ ఉద్యోగులు రామ్ నరేందర్ రెడ్డి, కూనవేణి సత్తయ్య, ఆలయ సిబ్బంది, హుండీ లెక్కింపు విధులు నిర్వహించిన సిరిసిల్ల స్వచ్ఛంద సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేదకు సామాజిక మిత్రుల చేయూత

## వైద్యఖర్చులకు రూ.146 లక్షలు సాయం



ధర్మపురి,ఫిబ్రవరి 28 మనం న్యూస్ : కొన్ని నెలల నుండి ఓ వ్యక్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా,ధర్మపురికి చెందిన ఓ సామాజిక సేవకుడు సదరు బాధితుడికి సాయం చేయాలని కోరుతూ ఫేస్ బుక్‌లో పోస్ట్ చేయగా స్పందించిన దాతలు రూ.1.46 లక్షలు సాయం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు గ్రామానికి చెందిన పూసాల స్వామికి భార్య ముగ్గురు కూతుళ్లు,భార్య భర్తలు కూలి పనిచేసుకుంటుండగా,ముగ్గురు కూతుళ్లు చదువుకుంటున్నారు. స్వామికి కొన్ని నెల క్రితం క్యాన్సర్ సోదినట్లు నిర్ధారణ అయింది. క్యాన్సర్ వ్యాధి సోకిన్ నుండి స్వామి తన భార్య తల్లిదండ్రుల గ్రామమైన వెల్గటూర్ మండలం,పైడిపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నారు. వీరి పరిస్థితి తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి స్వామి వైద్యకోసం,కూతుళ్ల చదువు ఖర్చులకు సాయం చేయాలని ఫిబ్రవరి 4న ఫేస్ బుక్‌లో పోస్ట్ చేసి స్వామి కూతురు బ్యాంక్ ఖాతా వివరాలు అందులో పేర్కొన్నాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు,కర్ణాటక కు చెందిన బళ్లారి మిత్రులు,ఇతర దాతలు కలిసి రూ.1.46 లక్షలు సాయం అందించారు. దాతల సాయం నుండి భవిష్యత్ అత్యవసరాల కోసం రూ.25 వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేయించి, డిపాజిట్ బాండును ధర్మపురి యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. మిగతా డబ్బులు స్వామి వైద్యం కోసం వాడుకుంటారని రమేష్ తెలిపారు.

# సీతంపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే

## విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం



ఇల్లందకుంట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేట మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించగా, విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బందిగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ చీకట్లను పారదోలి వెలుగులు విరజిమ్మేదే సైన్స్ అన్నారు. విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందిన కొద్ది కొత్త కొత్త ఆవిష్కరణలు ఆవిష్కృతమవుతున్నాయన్నారు. విద్యార్థులు సృజనాత్మకతతో మెలకువలు నేర్చి విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి తోడ్పడాలని కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాలని కోరారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గా



అభిఘున్న, ఎంఇవో గా మణి చరణ్, ఉపాధ్యాయులుగా వర్ష, అరుణ్, సాయిచరణ్. కావ్య, మానస, జశ్వంత్, ఐశ్వర్య, లాస్య, రితీష్‌లు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బుజునూరు కాంప్లెక్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మ, ఎస్ఎంసి చైర్మన్ కుమారస్వామి, ఉపాధ్యాయులు మాలతి, అంగన్వాడీ టీచర్ రబియా, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్-2023లో దేశంలోనే రాజన్న సిరిసిల్ల నెంబర్ వన్




కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 28 (మనం న్యూస్):గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్-2023 త్రైమాసిక ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా దేశవ్యాప్తం గా మరోసారి మెరిసింది. ఫోర్త్ స్టార్ కేటగిరిలో తొలి స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నిలిచి రికార్డు సృష్టించింది. రెండో స్థానాన్ని మధ్యప్రదే శ్‌లోని భోపాల్ జిల్లా సొంతం చేసుకోగా, మూడోస్థానంలో పెద్దపల్లి జిల్లా నిలిచింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఎంపీవోలు, ప్రజాప్రతినిధులకు మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు.

**: సమిష్టి కృషి వల్లే మొదటి స్థానం:**

**: కలెక్టర్ అనురాగ్ జయంతి**

గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్-2023 త్రైమాసిక ఫలితాల్లో దేశంలోనే రాజన్న సిరిసిల్ల కు మొదటి స్థానం దక్కడం పట్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం వ్యక్తం చేశారు. మంత్రి కెటిఆర్ మార్గదర్శనం, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, పంచాయితీ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికుల కృషి వల్లే దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచినట్లు తెలిపారు.

# ఇల్లందకుంటలో బిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశం




ఇల్లందకుంట, ఫిబ్రవరి 28 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం బిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సంపత్ రావు మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 10వ తేదీ నుండి 28 వరకు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సుమారు 11 వేల స్ట్రీట్ కార్నర్ సమావేశాలు ఏర్పాటు చేసినట్లు, వీటి ద్వారా తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తోన్నో ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడాన్ని ప్రజలకు వివరిస్తూ, మరోపక్క నరేంద్ర మోడీ ప్రభుత్వ సుపరిపాలన గురించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి రాష్ట్ర ప్రజల పైన ఎనలేని భారం మోపిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నేటి వరకు నెరవేర్చకుండా ప్రజా సమస్యలు గాలికి వదిలేసి, ఇతర పార్టీల నాయకులను ఎలా మభ్య పెట్టాలి, ఎలా కొనుగోలు చేయాలనే ధ్యాస తప్ప మరొకటి లేదన్నారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నిర్లక్షానికి గురయ్యారని సంపత్ రావు మండిపడ్డారు. ఒకపక్క నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా ఉంచడం కోసం పనిచేస్తుంటే, తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు, అధోగతి పాలు చేయడం కోసం పనిచేస్తుందని ఎద్దేవా చేశారు. స్ట్రీట్ కార్నర్ సమావేశాలతో బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పరిపాలన గురించి ప్రజలకు తెలిపామని, దీనితో తప్పకుండా రాబోయే రోజుల్లో ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం కోసం ప్రజలు సిద్ధమవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జ్ ఉప్పుల రమేష్, బూత్ అధ్యక్షులు చదువు సాయిరెడ్డి, కొత్తూరు రవి, తడిగొప్పుల రమేష్, మాజీ సర్పంచ్ రమణాచారి, ఆరెల్లి శ్రీనివాస్, ఎండీ షఫీ, కిసాన్ మోర్చా నాయకులు గుర్రాల సధాకర్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, అబ్బిడి సురేందర్ రెడ్డి, జంగం సమ్మయ్య, నల్ల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.